క్లుప్తంగా

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా సుబ్బలక్ష్మమ్మ



ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న అధ్యాపక బృందం

ఉదయగిరి: పట్టణంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ సుబ్బలక్ష్మమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె ఇక్కడ నియమితులయ్యారు. కళాశాల అధ్యాపక బృందం ఆమెకు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ నరసింహారెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి ఎఫ్ఏను తొలగించండి



కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

ఉదయగిరి: జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉదయగిరి పంచాయతీకి క్షేత్ర సహాయకుడిగా పని చేస్తున్న సంధానిని తొలగించి గతంలో పని చేసిన షఫిని నియమించాలని కోరుతూ సోమవారం కొందరు స్థానికులు ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం

టీబీ యూనిట్ల పంపిణీ



వ్యాధిగ్రస్తులకు టీబీ యూనిట్‌లు పంపిణీ చేస్తున్న డాక్టర్ కల్పన, తదితరులు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అమర్‌నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు పీహెచ్‌సీలో సోమవారం 22 మందికి టీబీ యూనిట్లు పంపిణీ చేశారు. అదనపు పోషకాహారం అందజేశామని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కల్పన తెలిపారు. ఆమె మాట్లాడుతూ వైద్యులు సూచించిన విధంగా క్రమపద్ధతిలో వినియోగించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని వ్యాధిగ్రస్తులను కోరారు. కార్యక్రమంలో హెచ్ఈఓ కొండారెడ్డి, టీబీ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజారెడ్డిని కలిసిన బీఎంసీబీ సంఘ సభ్యులు



రాజారెడ్డిని కలిసిన బీఎంసీబీ సభ్యులు

ఉదయగిరి: పట్టణంలో ఏబీఎం ఆస్తులకు సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో కొంతమంది బర్టిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ (బీఎంసీబీ) చర్చి సభ్యులు సోమవారం బ్రాహ్మణపల్లిలో మేకపాటి రాజారెడ్డిని కలిశారు. కోర్టు తీర్పు ప్రకారం నిషేధిత స్థలాన్ని ఎవరూ కొనకూడదు, అమ్మకూడదన్నారు. అక్రమంగా ప్రవేశించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన్ను కోరారు. రాజారెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులు ఐక్యంగా ఉండి స్థలాన్ని కాపాడుకోవాలని, న్యాయబద్ధంగా తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.

ఇసుక టిప్పర్ల అడ్డగింత



ఇసుక టిప్పర్లను నిలిపివేసిన గ్రామస్తులు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని తిక్కవరం వద్ద అధిక లోడ్‌తో వెళ్తున్న ఇసుక టిప్పర్లను సోమవారం స్థానికులు అడ్డుకున్నారు. గ్రామం మధ్యలో నుంచి భారీగా వెళ్తున్న టిప్పర్ల వల్ల స్థానికంగా ఉన్న రోడ్లు, పాత వంతెనలు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుకు రోడ్లు ఉన్న గ్రామంలో టిప్పర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, తమ గ్రామం మీదుగా భారీ ఇసుక వాహనాలు తిరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

దుత్తలూరు: మండలంలోని తెడ్డుపాడు పొలాల్లో పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారివద్ద రూ.13,450 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

కొండాపురం: మండలంలోని రేణమాల శివారులో సోమవారం పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు ఎస్సై షేక్ ఖాజావలి తెలిపారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ.1,310 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: రాష్ట్రంలో చుక్కలు, అసైన్‌మెంట్ భూముల సమస్యలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించనున్నట్లు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏఎస్‌పేట మండలం చౌటభీమవరం సచివాలయం పరిధిలోని తిమ్మానాయుడుపల్లిలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు చుక్కల భూముల రైతులు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చుక్కల భూముల రైతులు, అసైన్‌మెంట్ భూముల రైతులు కొన్నేళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నారని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరలోనే సమస్యను పరిష్కరించి రైతుల కళ్లలో ఆనందం చూడబోతున్నారని తెలిపారు. దాదాపు 1.50 లక్షల ఎకరాలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్ సమస్యల పరిష్కారానికి సైతం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. మండల అధికారులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సమస్యలు బుక్ లెట్‌లో నమోదు చేయాలన్నారు. త్వరలోనే రెవెన్యూ శాఖ మంత్రి ధర్మన ప్రసాదరావు మన జిల్లాకు రానున్నారని తెలిపారు.

స్థానిక సమస్యలపై దృష్టి పెట్టండి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న సమయంలో స్థానిక సమస్యలపై పలువురు తమ దృష్టికి తీసుకువస్తున్న సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేకపాటి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు నియోజకవర్గం నుడా పరిధిలోకి రావడంతో 15 వేల నూతన గృహాలు మంజూరయ్యాయని, డిసెంబర్ లోపు వాటిని పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఏవీ రమణరావు, ఎంపీడీఓ భాస్కర్, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, రాజవోలు సొసైటీ చైర్మన్ కళ్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యులు సంధాని, వైఎస్సార్‌సీపీ నేతలు కాటంరెడ్డి నారసింహారెడ్డి, షబ్బీర్, తిరుమలనాయుడు, నాగిరెడ్డి, తిరుపతిరెడ్డి, రియాజ్ అహ్మద్, హరికృష్ణారెడ్డి, రంగారెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు

- సబ్సిడీపై కందిపప్పు, బియ్యం, టమోటాలు
- ముసునూరు వద్ద రెండెకరాల్లో మార్కెట్ నిర్మాణానికి చర్యలు
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



రైతుబజార్లలో బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని రైతుబజార్‌లో సబ్సిడీ ధరలకే కందిపప్పు, బియ్యం, టమోటాలు విక్రయించేలా ఏర్పాటు చేసిన కౌంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు పట్టణంలోని రైతుబజార్‌లో పేద ప్రజలకు తక్కువ ధరలకే కందిపప్పు, బియ్యంతో పాటు రాయితీపై టమోటాలు అందించేలా ఏర్పాటు చేసిన కౌంటర్లను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ప్రత్యేక కౌంటర్లలోని బియ్యం, కందిపప్పు నాణ్యతను పరిశీలించారు. రాయితీపై అందిస్తున్న టమోటాలను పరిశీలించి వ్యాపారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బజార్లలో ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా కేజీ కందిపప్పు రూ.130, నాణ్యమైన ఫస్ట్ క్వాలిటీ బియ్యం కేజీ రూ.48, టమోటా కేజీ రూ.50లకే అందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ధరకే కందిపప్పు, బియ్యం పంపిణీకి ముందుకు వచ్చిన వ్యాపారులు, కావలి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. రైతు బజార్లలో ఆకు కూరలు, కూరగాయలు విక్రయించుకునే రైతులకు మరిన్ని వసతులు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ముసునూరు వద్ద రెండెకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. అనుమతులు మంజూరైన తర్వాత మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించునున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కావలి డీఎస్పీ వెంకటరమణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి: ఆర్డీఓ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు నిర్మాణాత్మకంగా పని చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు, వినతులపై దరఖాస్తుదారులతో పాటు అధికారులతో చర్చించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని తెలిపారు. అర్జీలు త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేకంగా పారదర్శక వ్యవస్థను కూడా రూపొందించినట్లు వివరించారు. అధికారులు అర్జీదారుల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వీకే శీనానాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాస్త్రంపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జలదంకి: సమాజంలో విద్యార్థులు, యువత న్యాయ శాస్త్రంపై అవగాహన పెంచుకుని న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడాలని కావలి లోక్ అదాలత్ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. సోమవారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా జలదంకి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు న్యాయ వ్యవస్థ చట్టాలు, కోర్టుల సెక్షన్లు తదితరాలపై అవగాహన కల్పించారు. మాలకొండారెడ్డి మాట్లాడుతూ దేశంలోని న్యాయవ్యవస్థ, భారతరాజ్యాంగం, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సమన్యాయం, సత్వర న్యాయం అందేందుకు కృషి చేయాలన్నారు. యువత న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొండారెడ్డి, ఉపాధ్యాయులు మాల్యాద్రి, శ్రీనివాసరావు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం



అర్జీలు తీసుకుంటున్న ఆర్డీఓ కరుణకుమారి

ఆత్మకూరు: స్పందన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మండలాల్లో పరిష్కారం కాని సమస్యలను డివిజన్ కార్యాలయానికి పంపాలని ఆర్డీఓ కరుణకుమారి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై 21 అర్జీలు అందినట్లు తెలిపారు. భూ వివాదాలపై వచ్చిన అర్జీలను పరిశీలించిన ఆమె తన కార్యాలయలలో నిర్వహించే రెవెన్యూ కోర్టులో కొన్ని సమస్యలను ఇరు వర్గాల సమక్షంలో పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుభద్ర, డీటీలు, పశుసంవర్ధక శాఖ ఏడీ జయచంద్ర, సీడీపీఓ జైనకుమారి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలి



ఆత్మకూరులో ఐద్వా ఆధ్వర్యంలో ప్రదర్శన

ఆత్మకూరు: మద్యం, మత్తు పదార్థాలతో మహిళలు, చిన్నారులపై రోజురోజుకు హింసలు పెరుగుతున్నాయని ప్రభుత్వం వాటిని నిషేధించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మహిళల పోరుయాత్ర నిర్వహించారు. సోమవారం ఆత్మకూరు ప్రధాన వీధుల్లో జిల్లా ఐద్వా మహిళా నాయకులు, స్థానిక మహిళలతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, కార్యదర్శి మస్తాన్‌బి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. యువత మద్యం మత్తులో తమ బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు షంషాద్, కె.పద్మ, స్థానిక ఐద్వా నాయకులు గుల్జార్ బేగం, ఎస్ పద్మ, సుమతి, ఎన్ పద్మ, కొండా లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు



చేజర్ల (సోమశిల): అనంతసాగరం మండలంలోని గుడిగుంట చెరువు నుంచి కొందరు శనివారం రాత్రి నుంచి అనుమతులు ఉన్నాయంటూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మర్రిపాడు మండలం చినమాచనూరులో ఇటుక బట్టీలకు తరలిపోతుందని చెబుతున్నారు. ప్రొక్లెయిన్ సహాయంతో టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆదివా ఘటనా స్థలానికి వెళ్లి తవ్వకాలను అడ్డుకొన్నారు. ఇటుక బట్టీలకు చెరువులో తవ్వకాలను ఎలా అనుమతులు ఇచ్చారని నిలదీశారు. దీంతో తవ్వకాలను నిలిపి వేశారు.

చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు ప్రారంభం



ప్రత్యేక అలంకారంలో చౌడేశ్వరీదేవి అమ్మవారు

సంగం: తొగటవీర క్షత్రియుల ఆరాధ్యదైవం బాలచౌడేశ్వరీదేవి అమ్మవారి జయంతి వేడుకలు మండలంలోని రాళ్లచెలికలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలోని అమ్మవారికి తెల్లవారుజాము నుంచే పవిత్ర పినాకిని నది జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పండ్లతో అలంకరించారు. భారీ స్థాయిలో మహిళలు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎంపీపీ తుమాటి



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని సన్మానిస్తున్న చేజర్ల ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి

చేజర్ల: చేజర్ల నూతన ఎంపీపీగా ఎన్నికైన తుమాటి విజయభాస్కర్‌రెడ్డి సోమవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విక్రమ్‌రెడ్డిని కలిసి సన్మానించారు. విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. వారిద్దరి ఆశీస్సులతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల, బోడిపాడు వైస్ సర్పంచ్‌లు పుల్లయ్యాయాదవ్, వెంకటరత్నారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద్ రెడ్డి, నాగిరెడ్డి, గణేష్ ఉన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



లక్ష్మీ శ్రీనిధి

జలదంకి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. లక్ష్మీశ్రీనిధి నూజివీడు ట్రిపుల్ ఐటీకు ఎంపికై నట్లు ఆ పాఠశాల హెచ్ఎం కొండారెడ్డి తెలిపారు. శ్రీనిధి 10 వతరగతి పరీక్షల్లో 581 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ చూపిందని హెచ్ఎం తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థినిని హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

మహిమలూరు పీహెచ్‌సీకి పరికరాల వితరణ



మహిమలూరు పీహెచ్‌సీకి స్టేట్ బ్యాంకు సమకూర్చిన పరికరాలు

ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సోమవారం సీఎస్ఆర్ నిధులతో పలు రకాల పరికరాలు సమకూర్చారని వైద్యాధికారి డాక్టర్ ఆర్ రాకేష్ తెలిపారు. ఆస్పత్రికి అవసరమైన రూ.5 లక్షల విలువ చేసే ఉపకరణాలను అందించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనూషా, స్టాఫ్ నర్సు పెంచలమ్మ, ఫార్మాసిస్ట్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: పేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇందుపూరులో సోమవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు కోడూరు సాధిక్ రెడ్డి, హరిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలకు సంబంధించి బుక్‌లెట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపడంతో పాటు అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించేందుకే గడపగడపకూ వస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను 95 శాతానికి పైగా ప్రజలకు చేరువయ్యాయన్నారు. సాంకేతిక కారణాల వల్ల పథకాలు పొందలేకపోయిన వారిని గుర్తించి వారికి కూడా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. గ్రామ వలంటీర్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడుతున్న చంద్రబాబుకు ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌కు ప్రజలే 2024లో సరైన గుణపాఠం చెబుతారన్నారు. ప్రతి నెల 1న పింఛన్ ఇవ్వడం, నిరుపేదలు సంక్షేమ పథకాలు పొందేలా చేదోడుగా నిలవడం, అనారోగ్యంతో బాధపడుతూ దూర ప్రాంతాల్లో చికిత్స పొందుతున్నా.. అక్కడికి వెళ్లి వలంటీర్లు పింఛను ఇస్తున్నారన్నారు. అటువంటి సేవకులపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, వైస్ ఏఎంసీ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ రెహానాబేగం నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, ఉస్మాన్, మేడా కృష్ణారెడ్డి, మధురెడ్డి, నిమ్మల భాస్కర్, మనోహర్, సుధ, షేక్ బాదుల్లా, కురుణాకర్, పోలయ్య, మునిరాజ్, కామేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మనది ప్రజాసంక్షేమ ప్రభుత్వం



దేవమ్మచెరువులో లబ్ధిదారులకు కరపత్రాలు అందిస్తున్న మేకపాటి రాజారెడ్డి

- మేకపాటి రాజారెడ్డి

సీతారామపురం: పేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. మండలంలోని బాలాయపల్లి సచివాలయం పరిధిలో దేవమ్మచెరువు, ఎస్టీ కాలనీ, వేంపల్లితోక గ్రామాల్లో సోమవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత సిద్దేశ్వరంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు రాజారెడ్డికి ఘనస్వాగతం పలికారు. మేకపాటి రాజారెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు అందించి ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు జరిగిన మేలును వివరించారు. సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలపై టీడీపీ నాయకులు బురద జల్లడం సిగ్గు చేటన్నారు. 40 ఏళ్ల రాజకీయమని చెప్పుకుంటున్న 420 చంద్రబాబు ప్రజల సంక్షేమం ఏ నాడూ పట్టలేదని ఆరోపించారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థపై కారుకూతలు కూయడం పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. నిత్యం ప్రజాసేవలోనే మునిగి తేలుతున్న వలంటీర్లు, సచివాలయ వ్యవస్థపై బురద జల్లితే ప్రజలు వారికి బుద్ధిచెబుతారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 90 శాతానికిపై ప్రజలకు చేరువయ్యాయన్నారు. సాంకేతిక కారణాల వల్ల పథకాలు పొందలేకపోయిన వారిని గుర్తించి వారికి కూడా లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి రాబోయే 2024 ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, దేవమ్మచెరువు సర్పంచ్ లకిడి బ్రహ్మయ్య, మండల ఉపాధ్యక్షురాలు నేలటూరి శారమ్మ, నాయకులు రమణయ్య, రామచంద్ర, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించండి

- వైఎస్సార్ జగనన్న కాలనీల ఇళ్లపై సమీక్ష



ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్ష చేస్తున్న కమిషనర్, హౌసింగ్ డీఈఈలు

ఆత్మకూరు: పట్టణంలోని నెల్లూరుపాళెం, పమిడిపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జగనన్న కాలనీల్లో స్థలాలు మంజూరైన ఇళ్లు నిర్మించుకోవాల్సిన లబ్ధిదారులకు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసేలా అవగాహన కల్పించాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, హౌసింగ్ డీఈఈ నటరాజ్ చెప్పారు. సోమవారం కమిషనర్ కార్యాలయంలో 8 సచివాలయాల సంక్షేమ సిబ్బంది, ఎనిమిటీస్‌తో సమీక్ష నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 1,638 మందికి ఇళ్లు మంజూరయ్యాయని, ఇప్పటికే 60 శాతం ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహించేందుకు మెప్మా ఆధ్వర్యంలో రూ.35 వేలు రుణాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీల వద్దే ఇసుక, ఇనుము, సిమెంట్ గృహ నిర్మాణశాఖ ద్వారా లభ్యమయ్యేలా ఏర్పాటు చేసినట్లు, మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో విద్యుత్, నీరు, తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి డిసెంబరు నాటికి ఇళ్లు పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకొని పని చేయాలన్నారు.

ఇంటి స్థలాలు చూపించండి

వరికుంటపాడు: గతంలో తమకు ఇచ్చిన ఇంటి పట్టాలకు సంబంధించి స్థలాలు చూపించి తమకు న్యాయ చేయాలని వరికుంటపాడులోని పలువురు రజకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ వరికుంటపాడులో 40 కుటుంబాలకు చెందిన తమకు గతంలో సర్వే నంబరు 196/1లో 1997–98 ఏడాదిలో ఇంటి పట్టాలు మంజూరు చేశారన్నారు. ఏళ్ల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగినా ఆ స్థలాలు తమకు ఇంతవరకు చూపించలేదన్నారు. తమకు కేటాయించిన అదే సర్వే నంబరులో ఇద్దరు వ్యక్తులకు రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు కూడా ఇచ్చారన్నారు. అనంతరం తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్‌కు వినతిపత్రం అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ త్వరగా సర్వే చేయించి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపాలు, హజరత్, కొండయ్య, ప్రసాద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం వినతుల స్వీకారం

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు తహసీల్దారు కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం పేరుతో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తహసీల్దారు ఆనందరావు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను తక్షణం పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, వ్యవసాయ అధికారి రామ్మోహన్, హౌసింగ్ ఏఈ రవి, ఉపాధి హామీ ఏపీఓ సునీల్, ఆర్.సురేంద్ర పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ దిలీప్‌కుమార్

వరికుంటపాడు: వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఈ నెల 20 నుంచి జరిగే జగనన్న సురక్ష సర్వేను పక్కాగా నిర్వహించాలని సర్పంచ్ కె.దిలీప్‌కుమార్ తెలిపారు. ఆయన సోమవారం సచివాలయంలో వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వలంటీర్లు ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని వారి అవసరాలు, సమస్యలు నమోదు చేసుకుని ఈ నెల 27న జరిగే సురక్ష కార్యక్రమంలో పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సికిందర్, వీఆర్వో శేషారెడ్డి, వీపీఏ చంద్రశేఖర్, వెల్ఫేర్ సహాయకుడు షంషీర్, ఇంజినీరింగ్ సహాయకుడు సుధీర్‌బాబు పాల్గొన్నారు.

ఆపదమిత్ర కిట్ల పంపిణీ

చేజర్ల (సోమశిల): ఆపద సమయంలో సహాయం చేసే వలంటీర్లకు ఆపద మిత్ర కిట్లను సోమవారం పంపిణీ చేశారు. అనంతసాగరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ వలంటీర్లకు ఈ కిట్లను అందించారు. ఆమె మాట్లాడుతూ 8 మంది వలంటీర్లకు వరదల సమయంలో ఏ విధంగా సహాయం పడాలో నెల్లూరులో 15 రోజుల పాటు శిక్షణ ఇచ్చారన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పెన్నా పరీవాహక ప్రాంతంలోని ప్రజలకు వరదలు, తుపాన్ సమయంలో ఈ వలంటీర్లు సహాయ పడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్‌రావు, జేసీఎస్ కోఆర్డినేటర్ ఏ అంకిరెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నర్సింహులు, సర్పంచ్ శోభ పాల్గొన్నారు.